



# ఈకాలం


THE HONEST TELUGU DAILY

ఆదివారం 01-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :121 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల







## ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం

- అమెరికన్ సేనల దాడుల్లో ఇరాన్ సేనలు విలవిల
- పలువురు ఉన్నత సైనికాధికారులు మృతి చెందినట్టు వార్తలు
- గల్ఫ్ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ హై అలర్ట్!
- గగనయానంపైనా ఆంక్షల విధింపు
- పశ్చిమ, మధ్య ఆసియాలలో అనేక విమాన ప్రయాణాలకు అంతరాయం



పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం మరియు గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అస్థిరతపై భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ శాంతికి, భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని భారత్ హెచ్చరించింది.

## మా మాట వినకుంటే నాశనమే

- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌పై భారీ దాడులకు దిగిన ఇజ్రాయెల్
- మిత్రదేశానికి తోడుగా రంగంలోకి దిగిన అమెరికా



6 లో







## వేట్లపాలెంలో విస్ఫోటనం

**18 మంది మృతి**

- బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు
- 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం
- ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు

- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులు
- బరిలోకి దిగిన హుతీలు
- 30 క్షిపణులతో కౌంటర్ ఎటాక్!



## పాకిస్థాన్ ఇంటికి.. న్యూజిలాండ్ సెమీస్‌కి



టీ20 ప్రపంచ కప్ నుంచి పాకిస్థాన్ నిష్క్రమించింది. గ్రూప్-2 నుంచి రెండో సెమీస్ బెర్తును న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. ఇప్పటికే ఇంగ్లాండ్ సెమీఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. శ్రీలంకతో మ్యాచ్‌లో పాకిస్థాన్ 213 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. అయితే, శ్రీలంకను 147 పరుగులు లేదా అంతకంటే తక్కువకు కట్టడి చేసి విజయం సాధిస్తేనే పాక్ సెమీస్‌కు చేరేది. కానీ, శ్రీలంక 15.5 ఓవర్లలో 148 పరుగులు చేసింది. దీంతో పాక్ ఇంటిముఖం పట్టింది. న్యూజిలాండ్ 3 పాయింట్లు, ం1.390 నెట్‌రన్‌రేట్‌తో సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. ఇందులో విజయం సాధించినా సరే తక్కువ నెట్‌రన్‌రేట్‌తో పాక్ నిష్క్రమణ తప్పదు. తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో కివీస్ మార్చి 4న తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ఈడెన్ గార్డెన్స్

## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

- ముస్లింలీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- విదేశీ ప్రతినిధుల ముందు భారత్‌ను తక్కువ చేసారు
- చొక్కాలు విప్పి, చేసిన నిరసనకు పురిగొల్పిన నేతలు
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోడీ
- హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన ప్రధాని



విభజనకు కారణమైన ముస్లింలీగ్ మనస్తత్వాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. శనివారం రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ, ఆయన కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. గతంలో ముస్లిం లీగ్ అనుసరించిన ద్వేషపూరిత రాజకీయాలు దేశ విభజనకు దారితీశాయి.

## ఇది మీ ప్రభుత్వం

- మీ కష్టసుఖాల్లో తోడుంటాం
- మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా
- 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత
- కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !!
- కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి



గతేదాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## బీసీలకు సమ న్యాయం ఏది?



- మంత్రి వర్గంలో యాదవులకు - కుర్మలకు స్థానం లేదా?
- సామాజిక ఛాంపియన్ అని చెప్పుకునే సర్కార్ ఎందుకీ చిన్న చూపు
- ఇప్పటికైనా మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

## అభివృద్ధిలో భాగస్వామ్యంకండి

- నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకం
- ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు
- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సదస్సులో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముక రోడ్లు, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి అని, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - 4వ నేషనల్ మేనేజింగ్ కమిటీ (యం.సి) , జనరల్ కౌన్సిల్ (జి.సి) - 2026 రెండు రోజుల సమావేశాలు శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డు లో గల పద్మజా పామ్ గ్రోవ్స్ కన్వెన్షన్ లో శనివారం ఆరంభమయ్యాయి. ఈ సమావేశల్లో భాగంగా బిల్డర్స్ డే వేడుకతో పాటు ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.

## భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

- భూదాన్ భూముల వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి
- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది.

ఈకాలం
THE HONEST TELUGU DAILY

01-03-2026

# కామారెడ్డి పట్టణంలో దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్..

**– మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**



కామారెడ్డి పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, పెరుగుతున్న దోమల ఉధృతిని అరికట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో రేపటి నుండి పట్టణవ్యాప్తంగా "దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్" చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల పట్టణంలోని పలు వార్డుల్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య అంశాలు: -ప్రత్యేక సమీక్ష: ఈ కార్యక్రమ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగింది. పట్టణంలోని మొత్తం 49 వార్డుల్లో విడతల వారీగా రసాయనాల పిచికారి చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేశాం. వార్డు మెంబర్ల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అందరూ క్రియాశీలకంగా పాల్గొనాలి. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ, ఎక్కడైతే నీరు నిల్వ ఉందో అక్కడ వెంటనే క్లీనింగ్ చేయించి, యాంటీ-లార్వా ఆపరేషన్లను పర్యవేక్షించాలని కోరారు. ఫాగింగ్ స్ప్రేయింగ్: దోమల గుడ్లను నిర్మూలించడానికి డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గడ్డి మందు కొట్టడం సాయంత్రం వేళల్లో ఫాగింగ్ మిషన్ల ద్వారా పొగ వేయడం వంటి పనులను ముమ్మరం చేస్తాం. -ప్రజలకు విజ్ఞప్తి: మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం 'డ్రై-డే' పాటించాలని చైర్‌పర్సన్ విజ్ఞప్తి చేశారు. "ప్రజారోగ్యం విషయంలో మా ప్రభుత్వం మున్సిపల్ యంత్రాంగం రాజీ పడదు. వార్డు మెంబర్లందరి సహకారంతో కామారెడ్డిని దోమల రహిత పట్టణంగా మార్చడమే మా లక్ష్యం" అని ఉమారాణి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మజీద్, మహేష్, బబులు, అన్వార్, వేణు, జావీద్ సానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్, జావన్లు పాల్గొనడం జరిగింది.
12

# రెండో రోజుకు చేరుకున్న నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు

**– శిక్షణకు తప్పనిసరిగా హాజరుకావాలని అధికారుల సూచన**



నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. గ్రామాల్లో పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను ఎలా వినియోగించుకోవాలి, గ్రామ పంచాయతీ సొంత వనరులు పెంచడం అంశాలపై బల్మూర్ ఎం.పి.ఓ నర్సిరెడ్డి అవగాహన కల్పించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల అందరికీ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా డిపిఓ నూతన సర్పంచులకు పాలన అంశాలపై అవగాహన కల్పించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఓరియంటేషన్ శిక్షణకు నూతన సర్పంచులు అందరూ తప్పనిసరిగా హాజరు అయి అన్ని అంశాలు తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని నూతన సర్పంచులు అందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన..



కామారెడ్డి జిల్లా పిట్లం మండలం, బుర్నాపూర్ గాంధారి మండలం గండిపేట్ గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పిట్లం మండలం బుర్నాపూర్ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ ను అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం బుర్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పై ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభ్యర్థనలు సంక్షేమ కార్యక్రమాల అమలు పై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా చైర్మన్ కి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా బుర్నాపూర్ గ్రామపెద్దలతో మార్చి 9వ తేదీన ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. -గాంధారి మండలం గండిపేట్ గ్రామం గండిపేట్ గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సర్పంచ్ , ఉపసర్పంచ్ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పరస్పర సహకారం , సమన్వయం పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి గండిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు డి.ఎస్.సి.డి.ఓ. డి.టి.డి.ఓ.డి.పి.ఆర్.ఓ. డి.ఎం.ఓ. తహసీల్దార్ లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.
17

# చంద్ర గ్రహణం సందర్భంగా ఉమామహేశ్వర దేవాలయం మూత

**– 4 వ తేదీ నుండి యథావిధిగా ఆలయంలో దర్శనం**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీశైలం ముఖద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మార్చి 3 వ తేదీన చంద్ర గ్రహణం కారణంగా ఆలయం మూసి ఉంటుంది అని శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి తెలిపారు. భక్తులు ఎవరు నిరాశ పడకూడదని తిరిగి 4వ తేదీన స్వామి వారి దర్శనం మరియు నిత్య అన్నదానం కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కేటీ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం,: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేదరబస్తీలో ఎస్ ఆర్ కె టి పాఠశాలలో రెండురోజుల పాటు అత్యంత వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో సి. వి. రామన్ ప్రభావం అనే ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణను ప్రపంచానికి పరిచయం చేశారు కనుక ఈ రోజున వేడుకలు జరుపుకుంటున్నాము..ఎస్ ఆర్ కె టి పాఠశాలలో మొదటిరోజు విద్యార్థులకు గ్రూపుల వారీగా విద్యార్థులను విభజించి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలు ఎస్ ఆర్ కె టి పాఠశాల డైరెక్టర్స్ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగాయి. రెండో రోజు అంటే ఫిబ్రవరి 28న పాఠశాల డైరెక్టర్ రామరాజు, హథీరాం జానకిరామ్ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ వైస్ ప్రిన్సిపల్ సాల్మన్ పాఠశాల సిబ్బంది సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తెచ్చిన వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించడం జరిగినది. విద్యార్థులు తెచ్చిన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వీక్షించి అభినందించడం జరిగినది. ఈ వర్కింగ్ మోడల్స్ లో బయాలజీ విభాగంలో మట్టితో పని లేకుండా కేవలం నీటితో పౌష్టిక ఆహారంతో ప్లాంట్స్ పెరుగుట అలాగే భౌతిక శాస్త్ర విభాగంలో చంద్రయాన్-3. రసాయన శాస్త్ర విభాగంలో మురికి నీటిని ఎలా శుద్ధి చేయాలి అనే ప్రక్రియను విద్యార్థులు చక్కగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని తిలకించిన పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించడం జరిగినది.

# మార్చి 18న ప్రారంభం కానున్న నల్లమల్ల అమర్నాథ్ (సలేశ్వరం) యాత్ర

**అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెంచు యువత పిలుపునిచ్చారు**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చించు యువకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింగమయ్య స్వామి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏ విధంగా స్వామివారి జాతర ఏర్పాట్లలో స్థానిక చెంచు యువత చురుగ్గా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. సలేశ్వరం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని చెంచు యువత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు లింగమయ్య స్వామి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, చెంచు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల కోసం కొట్లాట



కాజీపేట చౌరస్తాలో 'కొలువుల కోసం కొట్లాట' ధర్నా జరిగింది. దీ=ూ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మాజీ మంత్రి టి. హరీష్ రావు ఈ ధర్నాలో పాల్గొని, స్థానిక మరియు భూమి కోల్పోయిన వారికి రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో కొలువులు ఇచ్చేందుకు కృషి చెయ్యాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలని కోరారు.
తెలంగాణలో ఉద్యోగాల కరువును ప్రస్తావిస్తూ మా కొలువులు మాకే అనే ఉద్దేశ్యం తోనే తెలంగాణ వచ్చిందని మరియు నాడు కేసిఆర్ గారు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 150 ఎకరాలు సేకరించి ఇచ్చారు ఆ కృషి ని సఫలీకృతం చేయాల్సిన భాధ్యత ప్రస్తుత ప్రభుత్వం తీసుకోవాలని నీలాదీశారు .సీఎం రేవంత్ రెడ్డి ప్రతివారం ఢిల్లీ వెళ్తారు రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ ని కలిసే తీరిక లేదా, నిరుద్యోగ యువత ఘోస కనబడలేదా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఉద్యోగాలు ప్రకటించకపోతే మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి అశ్విని వైష్ణవ్ తో చర్చకు ధర్నా గా వెళ్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మధుసూదన ఛారి, తాటి కొండ రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్ రావు, శంకర్ నాయక్, ఆరురు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి. ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సాత్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

# 35వ వార్డు కౌన్సిలర్ కు సన్మానం..



కామారెడ్డిలోని 35వ వార్డులో శనివారం (దేవునిపల్లి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ బోజన్నగారి వినోద కి ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వినోద మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, దాత రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఈకాలం, ఆదిలాబాద్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, ఇందుకోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల విధులకు సంబంధించి 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 13 మంది సి-కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ ద్వారా 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణాకు, ఫ్లయింగ్ స్క్వాడ్ల కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు వేళలను సర్దుబాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కౌన్సిలర్ లను సన్మానించిన జిల్లా యువజన సంఘాల సమితి



ఈకాలం, ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తిర్పెల్లిలోని ఆదిత్య కండెస్కార్ కార్యాలయంలో బీజేపీ కౌన్సిలర్లను యువజన సంఘాల సమితి నాయకులు సన్మానించారు. కౌన్సిలర్లు జోగు రవి, నిశిదా ఆదిత్య కండెష్కర్, బొడగామ్ శ్రీకాంత్, తోకల నరేష్, గంట జీవన్ లను యువత యువజన సంఘాల సమితి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలశంకర్ కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఉరే గణేష్, మాజీ కౌన్సిలర్, మెస్రం కృష్ణ, బ్రమ్మ రైతు చెంద్రశేఖర్, జిల్లా కోఆర్డినేటర్ మసూద్, పతేహార్ ప్రభాకర్, కృష్ణ ఓటర్కర్ సంతోష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ కు సన్మానం

ఈకాలం, ఆదిలాబాద్

ఆదిలాబాద్ మున్సిపల్ ఛైర్మెన్ బండారి అనూష సతీష్ ను శనివారం మాజీ కౌన్సిలర్ మెస్రం కృష్ణ, తాజా 21 వార్డ్ కౌన్సిలర్ తోకల నరేష్ తో కలిసి సన్మానించారు. 21వ వార్డు అభివృద్ధి కి కృషి చేయాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు



## అనుకుంట టు లాండసాంగి రోడ్డు ప్రపోజల్ పై.. కలెక్టర్ తో చర్చ!



ఈకాలం ఆదిలాబాద్ :

అనుకుంట టు లాండసాంగి రోడ్డు ప్రపోజల్ పై.. కాంగ్రెస్ నాయకులు, అనుకుంట వార్డ్ కౌన్సిలర్ మల్లన్న యాదవ్ కలెక్టర్ రాజర్షి షా తో ముచ్చటించారు. అనుకుంట గ్రామస్తులకు అన్ని విధాల అనుకూల పరిస్థితులు కలిగేలా రోడ్డు వసతి కలగజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మల్లన్న యాదవ్ తెలిపారు.

# నీటి కోసం నిత్య పోరాటం...

## బూరుగుపల్లి రైతుల ఆవేదనను ఎవరూ వినరా?





- అనంతపల్లి కోరం కాలువ మధ్యలోనే నిలిచిపోవడ వల్ల వేసవిలో తీవ్రంగా ప్రభావితమవుతున్న వరి పంటలు
- కాలువను పరిశీలించిన గ్రామ పెద్దలు, పాలక వర్గం సభ్యులు
- రెండు చెరువులకు నీరు నింపేందుకు సరైన వసతులు లేక తీవ్ర సంక్షోభం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి సమస్య ని తీసుకెళ్లి త్వరిత గతిన పరిష్కారానికి కృషి

వ్యవసాయం భారత దేశానికి వెన్నెముక అని ఎన్ని సార్లు చెప్పినా, గ్రామీణ వాస్తవాలు మాత్రం మరో కథ చెబుతున్నాయి. బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న సాగునీటి సంక్షోభం, రైతు పరిస్థితిని ప్రతిబింబించే స్పష్టమైన ఉదాహరణగా మారింది. అనంతపల్లి మరియు కోరం మీదుగా బూరుగుపల్లికి చేరాల్సిన సాగునీటి కాలువ మధ్యలోనే నిలిచిపోవడం ఇందుకు ఉదాహరణ -- అది రైతు ఆశలను అడ్డుకున్న ఒక పెద్ద గోడగా మారింది. ఈ కాలువ ద్వారా నిండాల్సిన చెరువు ఇప్పుడు ఎండిపోయి, గ్రామంలోని వందల ఎకరాల భూములు నీటి కోసం ఎదురు చూస్తున్నాయి. ఒకప్పుడు ఈ చెరువులు నిండినపుడు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు, నేడు నీటి కొరతతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. రైతులు బోర్లపై ఆధారపడితే విద్యుత్ ఖర్చులు పెరుగుతున్నాయి, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు -- ఇది గ్రామీణ వ్యవసాయ వ్యవస్థలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. వేసవి సమీపిస్తున్న తరుణంలో పరిస్థితి మరింత విషమించనుంది. ఇప్పుడే నీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్న రైతులు, మరికొద్ది రోజుల్లో పూర్తిగా సాగు నిలిపివేయాల్సిన పరిస్థితి రావచ్చు. ఇది రైతు కుటుంబాల ఆర్థిక స్థితిపై మాత్రమే కాదు, గ్రామ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది.

### ఇక్కడ ప్రశ్న ఒక్కటే ఈ సమస్యను ఎవరూ ఎందుకు పట్టించుకోవడం లేదు?

కాలువలో మట్టి పేరుకుపోవడం, గడ్డి పెరగడం, నిర్వహణ లోపం వంటి సమస్యలు ఏళ్లుగా కొనసాగుతున్నాయి. కానీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు.

గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు లతో పాటు పలువురు రైతులు, గ్రామ పెద్దలు స్వయంగా కాలువను పరిశీలించి సమస్యను గుర్తించడం, అప్పటికప్పుడే సమస్య తీవ్రతను చరవాణి ద్వారా అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అని కోరటం జరిగింది. కానీ ఇది సరిపోదు. ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ వంటి పథకాలు గ్రామాల్లో నీటి వనరుల పునరుద్ధరణకు ఉపయోగపడాల్సింది. కానీ బూరుగుపల్లి వంటి గ్రామాల్లో ఆ ఫలితాలు కనిపించకపోవడం బాధాకరం. రైతుల జీవనాధారం అయిన సాగునీటి కాలువ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని నిర్ణయించిన గ్రామ సర్పంచ్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణ రెడ్డి ఎమ్మెల్యే సత్యం గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరానున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సౌమ్య మహేష్ ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణ రెడ్డి, వార్డ్ సభ్యులు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

- స్మైల్ స్కూల్ ద ఆర్మూర్
- (సెలబ్రేటింగ్ నేషనల్ సెలబ్రేషన్ డే
-- స్మైల్స్ స్కూల్ ఆఫ్ ద, ఆర్మూర్)

ఆర్మూర్‌లోని స్మైల్స్ ద స్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సైన్స్‌కు సంబంధించిన విభిన్న ప్రాజెక్టులను ప్రదర్శించి, వాటి గురించి వివరంగా తెలియజేశారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుండి 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారులు టెక్నాలజీ మరియు భవిష్యత్తు ప్రపంచం ఎలా ఉండబోతుందో సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా అందంగా వివరించారు. ప్రదర్శించిన ముఖ్యమైన ప్రాజెక్టులు సోలార్ సిస్టమ్, ఫుడ్ చైన్, సోయిల్ ప్రొఫైల్, స్ట్రక్చర్ ఆఫ్ టీత్, లైఫ్ సైకిల్ ఆఫ్ బటర్‌ఫ్లై, డిఫరెంట్ టైప్స్ ఆఫ్ లీవ్స్ ఒ ఫ్లవర్స్, డిఫరెంట్ టైప్స్ ఆఫ్ టూల్స్ మేజర్ ల్యాండ్ ఫార్మ్స్ ఆఫ్ ది ఎర్త్ పార్ట్స్ ఆఫ్ ప్లాంట్ ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ షబానా గౌహర్ మాట్లాడుతూ, టీచర్లు పిల్లల పట్ల చూపించిన శ్రద్ధ మరియు మార్గదర్శకత్వం చాలా అరుదైనది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని





పెంపొందిస్తాయి అని కొనియాడారు. స్కూల్ డైరెక్టర్ రఫీ గౌహర్ మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు పిల్లలలో భవిష్యత్తు కార్యక్రమాలపై అవగాహన పెంచి, టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచడమే కాక, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికిఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సింధూర, స్వప్న, సింధుజ, సరిత రోజా సరిత, స్పందన, హారిక, ప్రసన్న, పావని, ప్రణీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తోడుగా నిలబడి వారి ప్రాజెక్టుల తయారీలో సహకరించిన తల్లిదండ్రులందరికీ స్కూల్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# గీతాంజలి హై స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శన

బాలాజీ నగర్ గీతాంజలి హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్నారు. మొత్తం సుమారు 115 నుంచి 120 రకాల మోడల్స్ ప్రదర్శించబడి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రదర్శన యొక్క ప్రధాన ఉద్దేశం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత మరియు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడం చిన్నారుల నుండి పెద్ద విద్యార్థుల వరకు అందరూ తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ సందర్శకులను ఆకట్టుకున్నారు.



పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, సౌర శక్తి, కాలుష్యం నియంత్రణ, స్మార్ట్ సిటీ, మానవ శరీర నిర్మాణం మరియు ఆధునిక సాంకేతిక వంటి విభిన్న అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ప్రదర్శన విద్యార్థుల కృషి, అంకిత భావం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహం పిల్లల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండాలని ప్రేరేపించారు. ఈ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ కరస్పాండెంట్ కృష్ణ, ప్రిన్సిపల్ కృష్ణవేణి వైస్ ప్రిన్సిపల్ కర్నే సురేందర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు మురళి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సినిమా న్యూస్

## పవర్ ఫుల్ లుక్‌లో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతున్న 'శ్రీనివాస మంగాపురం' చిత్రంపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు మేనల్లుడు జయకృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయమవుతున్నాడు. బాలీవుడ్ బ్యూటీ రాషా తడాని హీరోయిన్ గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మాణంలో ఈ గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రం నుండి కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆయన 'వెంకటప్పయ్య నాయుడు' అనే పవర్ ఫుల్ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. ఊరిని శాసించే ఒక పవర్ ఫుల్ నాయకుడిగా ఆయన పాత్ర ఉండబోతుందని ఈ పోస్టర్ చూస్తే స్పష్టమవుతోంది.

ఈ చిత్రంలో రాషా తడానికి తండ్రిగా ఆయన కనిపిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, జయకృష్ణ ఐఎస్సి సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. అజయ్ భూపతి మార్క్ రా అండ్ రస్టిక్ మేకింగ్ కు తోడు, మోహన్ బాబు లాంటి లెజెండరీ నటుడు విలక్షణమైన పాత్రలో నటిస్తుండటంతో 'శ్రీనివాస మంగాపురం' పై అంచనాలు పెరుగుతున్నాయి.8

## పాక్ ఓపెనర్ల విధ్వంసం..



టీ20 ప్రపంచకప్-2026లో పల్లెకలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న డూ ఆర్ డై మ్యాచ్ లో పాకిస్తాన్ ఓపెనర్లు విధ్వంసం సృష్టించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్, ఫఖార్ జమాన్ ఘనమైన ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 176 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. ఫర్హాన్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కేవలం 60 బంతుల్లోనే 9 ఫోర్లు, 5 సిక్స్ లతో 100 పరుగులు చేశాడు.ఫర్హాన్ కు ఈ టోర్నీలో ఇది రెండో సెంచరీ కావడం గమనార్హం. అదేవిధంగా జమాన్ 42 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్ లతో 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఓ దశలో పాక్ 250 పరుగుల మార్క్ సునాయసంగా దాటేలా కన్పించింది. అయితే ఆఖరిలో వికెట్లు కోల్పోవడంతో పాక్ 250 ప్లస్ పరుగులు సాధించలేకపోయింది. శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక మూడు, షనక రెండు, చమీరా తలా వికెట్ సాధించారు.

## విండీస్‌తో విజయం సాధిస్తే చాలు..

### భారత్‌కు సెమీస్ బెర్తు ఖాయమే!

టీ20 ప్రపంచ కప్ 2026లో సెమీస్ కు వెళ్లాలంటే ఒకే ఒక్క అడ్డంకిని టీమ్ఇండియా అధిగమించాలి. ఇక్కడ నెట్‌రన్‌రేట్‌తో పనేలేదు. విజయం సాధిస్తే చాలు.. సెమీస్ బెర్తు ఖాయం. ప్రత్యర్థి విండీస్ పరిస్థితీ ఇంతే. తొలి బంతి నుంచే భారీ షాట్లతో విరుచుకుపడే 'బ్యాటింగ్' లైనప్ తో భారత స్టార్ 'బౌలర్ల' మధ్య పోరు రసవత్తరంగా ఉండటం ఖాయం.

పొట్టికప్ సూపర్-8లో భారత్, వెస్టిండీస్ తమ చివరి మ్యాచ్ లో తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. కోల్ కతా వేదికగా మ్యాచ్ జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పిచ్ కూడా బ్యాటింగ్ కు అనుకూలంగా ఉంటుందనే వార్తలు వచ్చాయి. ఒకవైపు భారత బ్యాటర్లకు పని



సులువైనప్పటికీ.. పేసర్లు, స్పిన్నర్లకు మాత్రం కఠిన సవాలు తప్పదు. విండీస్ జట్టులో దూకుడుగా ఆడే బ్యాటర్లకు కొదవేం లేదు. ఈ టీ20 ప్రపంచ కప్ లో ఎక్కువ సిక్స్ లు కొట్టిన జట్టు విండీస్. మొత్తం 66 సిక్స్ లను ఆ జట్టు బ్యాటర్లు బాదారు. ఒకరి తర్వాత మరొకరు హిట్టింగ్ చేసేందుకే మొగ్గు చూపిస్తారు. హమ్మయ్య.. ఈ బ్యాటర్ ఔటయ్యాడని సంబరపడేలోగా మెరుపు ఇన్నింగ్స్ లు ఆడే స్టార్లు విండీస్ సొంతం. చివరి మ్యాచ్ లో గెలవడం మనకెంత ముఖ్యమో.. వారికీ అంతే.



## సినిమా లీక్ చేసి బ్లాక్ మెయిల్ చేశారు : శ్రీవిష్ణు

ఫిబ్రవరి 27న థియేటర్లలోకి వచ్చిన శ్రీవిష్ణు లేటెస్ట్ మూవీ 'విష్ణు విన్యాసం' వెనుక పెద్ద సైబర్ క్రైమ్ జరిగిందనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. సినిమాకు ఫస్ట్ డే మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ, శనివారం నాటికి కలెక్షన్స్ పుంజుకోవడంతో చిత్ర యూనిట్ తాజాగా 'సక్సెస్ మీట్' నిర్వహించింది. ఈ ప్రెస్ మీట్ లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ సినిమా రిలీజ్ కు ముందు తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను పంచుకున్నారు. మా 'విష్ణు విన్యాసం' సినిమా ఫుటేజ్ లీక్ అయింది. అప్పట్నుంచి హ్యాకర్స్ మమ్మల్ని నిరంతరం బ్లాక్ మెయిల్ చేస్తూనే ఉన్నారు. ఈ పైరసీ ముప్పు నుంచి తప్పించుకోవడానికి మాకు వేరే దారి కనిపించలేదు. అందుకే షూటింగ్ ను చాలా స్పీడ్ గా పూర్తి చేసి, వీలైనంత త్వరగా సినిమాను రిలీజ్ చేయాల్సి వచ్చింది. ఆ కష్ట సమయంలో నా నిర్మాతలకు అండగా నిలబడ్డాను, వారి కోసం నేను చేయగలిగిందంతా చేశాను అని శ్రీవిష్ణు ఎమోషనల్ అయ్యారు. నిన్న ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు, సెకండాఫ్ కాస్త సాగదీసినట్లు ఉందని, కొన్ని సీన్స్ చాలా హడావిడిగా తీసినట్లు ఉన్నాయని రివ్యూవర్స్, ఆడియన్స్ అభిప్రాయపడ్డారు. శ్రీవిష్ణు ఇప్పుడు చెప్పిన 'లీక్' విషయాన్ని బట్టి చూస్తే, ఆ హడావిడికి కారణం ఏంటో స్పష్టంగా అర్థమవుతోంది. టాలీవుడ్ కు ఇలాంటి లీక్స్ కొత్తేమీ కాదు. గతంలో పవన్ కళ్యాణ్ 'అత్తారింటికి దారేది', విజయ్ దేవరకొండ 'టాక్సీవాలా' లాంటి సినిమాలు కూడా రిలీజ్ కు ముందే లీక్ అయ్యి తీవ్ర కలకలం రేపాయి. అయితే, కంటెంట్ బాగుండటంతో ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిలబడ్డాయి. ఇప్పుడు 'విష్ణు విన్యాసం' టీమ్ కూడా ఆ పైరసీ భూతాన్ని ఎదుర్కొని, తమ బడ్జెట్ ను, నిర్మాతలను సేవ్ చేసుకునే ప్రయత్నంలో సక్సెస్ అయ్యిందనే చెప్పాలి.

## ఆకట్టుకుంటున్న 'మృత్యుంజయ్' ట్రైలర్!

కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ శ్రీవిష్ణు రీసెంట్ గా 'విష్ణు విన్యాసం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కామెడీ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా థియేటర్లలో సందడి చేస్తోంది. ఇక ఈ సినిమా తర్వాత కేవలం వారం రోజుల గ్యాప్ లో మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు ఈ హీరో. 'మృత్యుంజయ్' అనే సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం మార్చి 6న గ్రాండ్ రిలీజ్ కు రెడీ అయింది. తాజాగా ఈ



చిత్ర థియేట్రికల్ ట్రైలర్ ను జూనియర్ ఎన్టీఆర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో సాగింది. ఓ హంతకుడి కోసం శ్రీవిష్ణు చేసే వెతుకులాట ఎలా ఉండబోతుందనేది మనకు ఈ సినిమా కథగా చూపెట్టబోతున్నట్లు ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కిల్లర్ ను కనిపెట్టేందుకు శ్రీవిష్ణు కొనసాగించిన పోరాటం ఈ సినిమాలో హైలైట్ గా ఉండబోతుందని తెలుస్తోంది. ఇక క్రైమ్, థ్రిల్లింగ్ అంశాలతో పాటు చక్కటి ఎమోషనల్ అంశం కూడా ఈ మూవీలో ఉండనుంది. శ్రీవిష్ణు పలు గెటప్స్ లో కనిపించే ఈ సినిమాలో రెబా మోనిక జాన్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తోంది. హుస్సేన్ షా కిరణ్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు కాల భైరవ సంగీతం అందిస్తున్నాడు.

టాలీవుడ్ సెన్సేషనల్ కపుల్ విజయ్ దేవరకొండ మరియు రష్మిక మందన్న ఇటీవల ఉదయపూర్ లో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో వీరి పెళ్లి ముచ్చట్లే వినిపిస్తుండగా, తాజాగా వీరిద్దరూ కలిసి నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి' నుండి చిత్ర యూనిట్ ఒక స్వీట్ స్ప్రైజ్ ఇచ్చింది. ఈ సినిమాలోని 'ఏందయ్య సామీ' అనే సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు.

ఈ పాట కొత్తగా పెళ్లయిన జంట మధ్య ఉండే అనురాగాన్ని, ఒకరి ప్రపంచంలో మరొకరు పరవశించిపోయే తీరును అద్భుతంగా ఆవిష్కరించింది. నిజజీవితంలోనూ ఇప్పుడే వివాహం చేసుకున్న ఈ జంట, వెండితెరపై కూడా



### విజయ్-రష్మిక పెళ్లి ట్రీట్..

## పర్ఫెక్ట్ టైమ్‌లో 'ఏందయ్య సామీ' సాంగ్ రిలీజ్

భార్యాభర్తలుగా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది.. ఈ అందమైన పాటను అజయ్-అతుల్ స్వరపరచగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. శ్వేతా మోహన్ మరియు అజయ్ గోగవాలే తమ గాత్రంతో ఈ మెలోడీకి ప్రాణం పోశారు.

మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఆఫ్ స్క్రీన్ జోడీగా మెప్పించిన విజయ్-రష్మిక, 'రణబాలి'తో వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పాత ఫోన్‌కు కొత్త కవర్..

● మెప్పుకోసం అప్పులు వద్దన్న మంచు మనోజ్



ఎప్పుడూ అభిమానులతో కలిసి సందడి చేసే మంచు మనోజ్.. తాజాగా అందరికీ ఒక సందేశమిచ్చారు. ఓ కళాశాల ఈవెంట్ కు అతిథిగా హాజరైన ఆయన అక్కడ విద్యార్థులతో మాట్లాడుతూ.. మెప్పు కోసం అప్పులు చేయొద్దని సూచించారు. ప్రత్యక్ష ఉదాహరణ చూపిస్తూ ఆకట్టుకున్నారు. గౌరవం అనేది మనం చేసే పనుల వల్ల వస్తుందని.. వాడే వస్తువుల వల్ల రాదని మనోజ్ తెలిపారు. తన పాత ఐఫోన్ కు కవర్ వేసి వాడుతున్నట్లు చూపించారు. ఇదే రియాలిటీ అని అన్నారు. ఆ ఫోన్ ను చూపిస్తూ.. ఇతరుల మెప్పు కోసం అప్పులు చేసి విలాసాలకు వెళ్లవద్దని యువతకు సూచించారు. డబ్బు వృథా చేయకుండా ఉన్నదానితో తృప్తిగా ఉండాలన్నారు. ప్రస్తుతం మంచు మనోజ్ 'డేవిడ్ రెడ్డి'తో బిజీగా ఉన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కథ ఇది. బ్రిటిష్ వారిపై పోరాడిన 'డేవిడ్ రెడ్డి' అనే యోధుడి కథగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో రానుంది. ఇందులో మనోజ్ సరసన 'ప్రిన్స్' (కోలీవుడ్ మూవీ) హీరోయిన్ మరియా నటిస్తున్నారు.



## సోలో ట్రిప్.. మీరేంటో చెబుతుంది

జీవితంలో మీరు ఒక్కసారైనా సోలో ట్రిప్ చేయకపోతే.. నిజంగా మీకేది ఇష్టమో అనేది తెలియదంటోంది నటి షాలినీ పాండే. 'అర్జున్ రెడ్డి' చిత్రంతో అందర్నీ ఆకర్షించిన ఈమె గతేడాది ఓటీటీలో 'డబ్బా కార్టెల్' సిరీస్ తో ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'బంద్ వాలే' సిరీస్ తో అమెజాన్ ప్రైమ్ వేదికగా సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. ''నటిగా నా పని ఒక పాత్రను పోషించి దానిని వాస్తవంగా చూపిస్తూ తెరపై అలరించడం. కానీ, నిజజీవితం గురించి నేను చాలా విషయాలను తెలుసుకోవాలనుకుంటాను. దాని కోసం చిన్న చిన్న గ్రామాలకు సోలో ట్రిప్పులు వెళుతుంటాను.

జీవితంలో ఒక్కసారైనా సోలో ట్రిప్ చేయాలి. అలా చేయకపోతే.. నిజంగా మీ ఇష్టాలు ఏంటనేది మీకు తెలియవు. మీరు ఎవరితోనైనా ఉన్నప్పుడు ప్రతిదాని గురించి అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. కానీ, ఎవరులేని సందర్భాల్లో మీతో మీరు ఉండగలరా? మీకు మీరంటే ఇష్టమేనా? అనేది కూడా తెలుసుకోవాలి. అలాంటప్పుడు ఆ ఒక్క ఒంటరి ప్రయాణం చేసినప్పుడు మిమ్మల్ని మీరు గ్రహిస్తారు. ప్రయాణం జీవితంలో మార్పులు తెస్తుంది. అపరిచితులను కలవడం.. వెళ్లిన ప్రదేశాల గురించి తెలుసుకుని స్థానికుల దృష్టితో వాటిని చూడటం. అలా మనమెవరో తెలియకపోయినా అక్కడి వాళ్లు పంచే ఆత్మీయత చాలా మంచి అనుభూతినిస్తుంది. వ్యక్తులతో సంభాషించడం, నగరాలను అన్వేషిస్తూ సంస్కృతిని అర్థంచేసుకోవడం భిన్నమైన ప్రయాణం. అందరికీ ఇలా అనిపిస్తుందో లేదో కానీ, నాకు మాత్రం ట్రిప్ తర్వాత నన్ను నేను బాగా తెలుసుకున్నాననే భావనకలుగుతుంద''ని చెప్పుకొచ్చింది.



## అరవడం పెద్ద విషయం కాదు..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె వరుసగా పెద్ద సినిమాల నుంచి తప్పుకుంటూనే ఉంది. స్పిరిట్, కల్కి 2 నుంచి దీపికా సైడ్ అయిన విషయం తెలిసిందే! తాజాగా ప్రముఖ హాలీవుడ్ వెబ్ సిరీస్ ది వైట్ లోటస్ లో యాక్ట్ చేసే అవకాశాన్ని కూడా వదిలేసుకున్నట్లు ఓ వార్త వైరలవుతోంది.

### హాలీవుడ్ ప్రాజెక్ట్ నుంచి అవుట్

ది వైట్ లోటస్ నాలుగో సీజన్ కోసం మేకర్స్ దీపికను సంప్రదించారట! అయితే ఈ ప్రాజెక్ట్ లో నటించాలంటే ఆడిషన్ తప్పనిసరి అని టీమ్ చెప్పిందట. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న తనకు ఆడిషన్ ఏంటన్న భావనతో దీపికా ఈ ఛాన్స్ ను వదిలేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో దీపిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది.

ప్రశాంతంగా ఉండటమే అన్నింటికంటే గొప్ప వరం. సహనాన్ని కోల్పోయి గట్టిగా అరిచి మాట్లాడటం పెద్ద విషయం కాదు. దానికి ఎటువంటి శక్తి, బలం అవసరం లేదు. కానీ ఎన్ని గందరగోళ పరిస్థితులు తలెత్తినా ఏమాత్రం చలించకుండా ఉండటంలోనే అసలైన బలం దాగి ఉంది. మన చుట్టూ ఎంత డ్రామా జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కావాలని మనల్ని రెచ్చగొడుతున్నా స్థబ్దుగా, ప్రశాంతంగా ఉండాలి, భావోద్వేగాలను బయటకు కనిపించనివ్వకూడదు.

### ఎప్పుడూ ఏదో ఒక గొడవ

ఎంతో కృషి చేస్తే తప్ప ఇదంతా సాధ్యం కాదు. ప్రశాంతంగా ఉండటం అనేది బలహీనత కాదు. అదొక శక్తి. మనమేంటనేది ఎవరికీ నిరూపించాల్సిన అవసరం లేదు. ప్రతిదానికి స్పందించాల్సిన పని అంతకన్నా లేదు. ఎప్పుడూ ఏదో ఒక గొడవలు, వివాదాలు, అర్థంపర్థం లేని విషయాలతో నిండిపోయిన ఈ ప్రపంచంలో మనం వాటికి చలించకుండా కూల్ గా ఉండటమే అన్నింటికంటే పెద్ద సూపర్ పవర్ అని దీపికా పదుకొణె రాసుకొచ్చింది.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149